# సాధన అందరూ చేయాలి

సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019



# సాధన అందరూ చేయాలి?

మణిద్వీపం గ్రూప్ లో సహస్ర నామం తో చేయబోయే సాధన కొందరు పట్టుదలగా చేస్తున్నారు అది మొత్తం దేవీ ఉపాసన ఒక ఐదు నుండి ఆరు వందల మంది వరకు చేస్తున్నట్టున్నారు మరి మిగతా వాళ్ళ ముందుగా తెలియక కొందరు చేయగలమో లేదో అన్న అనుమానంతో కొందరు ఎక్కువ కాలం సాగే దీక్ష కనుక కచ్చితంగా చాలా కాలం పడుతుంది వారంతా పూర్తి స్థాయి లో దేవీ ఉపాసకులుగా కొనసాగుతారు..

అయితే ఆసక్తి భక్తి ఉండి కూడా పరిస్థితి కారణంగా చేయలేని వాళ్ళు ఏమైపోవాలి ఎల్లకాలం ఏవో పరిహారాలు చేసుకుంటూ ఉండిపోవాల్సిందే నా.. సమస్యలు అయితే వాటికి పరిహారం ఉంటుంది కానీ కర్మ అయితే అనుభవించాల్సిందే అటువంటివి కూడా వివిధ ఉపాసనలు ద్వారా పరిష్కారం లభిస్తుంది. ఏది ఎలా జరిగిన వాటికి చలించకుండా మీ కర్తవ్యం నిర్వహిస్తూ ఎంచుకున్న సాధన కొనసాగించండి సమస్యలు అవే తొలగి పోతుంది, మీరు పట్టించుకుంటే నే సమస్య పెద్దదిగా కనిపిస్తుంది ఏదైనా ఎదుర్కొంటాము అనే మనో నిగ్రహం తో మీ పని మీరు చేస్తూ పోతే

సమస్య అసలు సమస్య గానే కనిపించదు పైగా ఆ సమస్యలు పరిష్కరించుకునే క్రమంలో మరింత ధైర్యం పట్టుదల ఆత్మ విశ్వాసం కొత్త అవకాశం ఇవన్నీ లభిస్తుంది.

సమస్య కి భయపడుతున్నారు ఎవరైనా అంటే అతను తప్పు చేసాడు కాబట్టి బయపడుతాడు , తప్పు చేయని వాడు సమస్యలు ఎదుర్కొంటారు. ఈ ఆలోచన మనసులో దృఢంగా ఉండాలి. మోసపోయారు అన్నా మోసం చేసే అవకాశం మీరే ఇచ్చారు అది సరిచేసుకునే అవకాశం మీకు రావాలి అన్నా ముందు మీరు ప్రశాతంగా ఆలోచించాలి అప్పుడే మీ ఆలోచన మారుతుంది మార్గం దొరుకుతుంది.. ఇదంతా ఎందుకు చెప్తున్నాను అంటే వీటి కారణంగా ఎంతో మంది పరిహారాలు అంటూ లక్షలు ఖర్చు చేస్తూ మోసపోతున్నారు, ఒక దెబ్బ తగిలాగా కూడా తెలివి తెచుకోకుండా మళ్ళీ మళ్ళీ మోసపోతున్నారు, ఏదైనా పరిస్కారం మీరు చేసుకుంటే ఆ కర్మ యొక్క బాధ తగ్గుతుంది. జపం, పూజ, దానం, హోమం, ఇలాంటి వి తప్పా ఎవరో ఎదో అమ్మినవి కొని తెచ్చుకుని సమస్యలు తీరుతుంది అంటే ఎలా నమ్ముతారు. (ఉదారణకు ఎవరో ఒకతను అతను మంత్రించిన ముత్యం కొంటే అన్ని సమస్యలు తీరిపోతుంది అంటే కొనడం, ఇప్పుడు కొత్తగా ఎవరో ఒకావిడ మంత్రించిన తాబేలు

ఉంగరం 20 వేలు పెట్టి కొంటే అన్ని కలిసివస్తుంది అని ఆన్లైన్ లో ప్రకటనలు చేస్తున్నారట ఇవన్నీ నమ్ముతున్నారు ) మీ ఇంట్లో మీరు పెంచిన మీ పిల్లల్ని భరించ లేక పరిహారాలు అడుగుతూ ఉంటారు అలాంటిది మీ సమస్యలు కి ఎవరో పరిహారం చేసి ఎలా కంట్రోల్ చేయగలరు. శక్తి కొద్దికి చేసే దానం , జపం, ఇవే మీకు ఎప్పటికైనా శ్రీ రామ రక్ష.

కొందరు మటుకు ఉపాసనలో ముందుకు వెళ్తున్నారు అంటే వాళ్లకు సమస్య లేదు అని కాదు సమస్యలు ఉన్నా వారు చేయలేకున్న అమ్మవారు అనుగ్రహిస్తారు అని నేను వారితో ఎట్టి స్థితిలో అయినా సాధన చేయిస్తాను అని వాళ్లకు నమ్మకం ఆ నమ్మకంతోనే కొందరు అనారోగ్యంతో ఉన్నా ఏ వృత్తిలో ఉన్నా వదలకుండా సాధన చేస్తున్నారు. నేను కూడా ఆ కొద్దీ మందే చలులే వారికి అన్ని నేర్పిస్తూ  కొనసాగించేలా చేస్తే చాలు వారు ఇంకా కొందరికి మార్గదర్శనం చేస్తారు అనుకున్నాను. కానీ ఆ కొందరే నా వాళ్ళు అనుకుంటే ఎలా అందరూ నా వాళ్లే కదా కొందరు భయంతో ఆగిపోతే ధైర్యం చెప్పి మొదలు పెట్టించాను కొందరి ఆసక్తి వేరుగా ఉండటం వల్ల శ్రద్ధ చూపలేక పోతున్నారు. వాళ్ళను అలా వదిలేయకూడదు

అనుకుంటున్నాను వారికి తగ్గ చేసుకునేవి నేర్పితే ఆ మార్గంలో ఉపాసన సాగిస్తారు అని ఇలాంటి నిర్ణయం తీసుకుంటున్నాను.

దత్త భక్తులకు కేవలం దత్త ఉపాసన ధ్యానం, జపం, సాధన విధానం, అలాగే దక్షిణామూర్తి, గణపతి, రాజశ్యామల, లక్ష్మి, నరాయణుడు, రాముడు, ఇలా ఎవరికి ఇష్టదైవరాధన కులదైవరాధన , మీకు ఉపదేశం ఉన్న మంత్రం అధిష్ఠాన దేవత యొక్క పూర్ణ దీక్ష, బైరవుడి ఉపాసనతో సహా ఒక్కో సాధన చేసే వారిని ఒక్కో వర్గంగా ఎన్నుకుని వారు చేయదగ్గ విధంగా దక్షిణాచార పద్ధతిలో ఉపాసన చేయిస్తే వారు కూడా ఆయా సాధనలో పట్టు సాధించి మంత్ర సిద్ది పొందుతారు అందులో ఎందరికో మార్గదర్శనం చేస్తారు. అయితే ఒక్క విషయం బాలా ఉపాసన పూర్ణ దీక్ష ఇప్పుడు మణిద్వీపం లో సాధన చేసే వారికి ఇప్పుడు చేస్తున్న సాధన ఐయ్యాక చెప్తాను కనుక బాల ఉపాసన పూర్ణ దీక్షా సాధన ముందుగా నేర్పను, వనదుర్గా, దీప దుర్గ , వనదుర్గలో ప్రతిక్రియ ఇలాంటి వి ఏది విడిగా దీక్ష లో చెప్పలేను. అవన్నీ మణిద్వీపం లో ముందు నుండి క్రమంగా సాధన చేసే వారికి ఒక క్రమంలో నేర్పే ఉపాసనలో భాగం, ఆ ఉపాసనలో మీరు విడిగా చేసే సాధనలు కూడా ఉంటుంది సందర్భాన్ని బట్టి ఆ శ్లోకం వచ్చిన సమయంలో అవి కూడా చేస్తారు వారు.

దక్షిణామూర్తి జపం కూడా మణిద్వీపం లో పూర్తి ఐయ్యాక, మీ లో కూడా విడిగా మిగతావారు వారి ఆసక్తి ఉన్న ఉపాసనలో మీకు సాధన మొదలు పెట్టిస్తాను. అవికూడా పూర్తి స్థాయిలో మీతో దీక్ష చేయిస్తాను. గ్రూప్ లో అందరూ ఒక స్థితిలో ఉండరు ఒకే ఆలోచనతో ఉండరు ఒక ఇంట్లో ఒక తల్లి పిల్లలు ఒకే రకం ఆలోచనతో ఉండరు అటువంటి ది ఎక్కడెక్కడి వారమో భక్తితో ఈ సమూహంలో భక్తి మార్గంలో బంధువులు ఐయ్యాము అందుకే కొందరి పరిస్థితి గమనించి వారికి సాధ్యపడేదే చేయించాలి అని నిర్ణయించు కున్నాను. త్వరలో ఒక ప్రణాళిక సిద్ధం చేసి మీకు చెప్తాను దాని ప్రకారం ఆ ఉపాసకులు అంతా ఒకే వర్గం అవుతారు. కానీ కొంత సమయం పడుతుంది. ఎందుకంటే ఇది చెప్పినంత సులభం కాదు మీ అందరి చేత ఉపాసన చేయించడం నాకు ముఖ్యం అంతే నేను చెప్పే మార్గంలో చేయలేని వారి కోసం వారు మార్గంలో చేసేవి సాధన చేయిస్తాను. ( ఒక తల్లికి నలుగురు బిడ్డలు ఉంటే ఒకరు లక్ష జీతం తెచ్చి ఇచ్చి మిగతా వారు తగ్గువగా తెచ్చి ఇచ్చి, ఒకరు అసలు సంపాదన లేని వారు అయినా అమ్మ అన్నం పెట్టే టప్పుడు అందరికి సమంగానే ఎవరికి కావాల్సింది వారికి వడిస్తుంది కానీ ఎక్కువ జీతం ఇచ్చిన బిడ్డకు నైయ్యి వేసి అసలు ఉద్యోగం లేని వాడికి కారం వేసి అన్నం పెట్టదు అందరు బిడ్డలు సమానమే, అయితే ఆ తల్లి ఉన్నంతవరకు

పర్వాలేదు ఆమె ఉండగానే స్థిరపడాలి ఆమె లేని రోజున ఎవరి పైన ఆధార పడకూడదు ఎవరి కాళ్ళ పైన వారు నిలబడాలి. అందుకే అందరూ గొప్పగా సాగే సాధన చేయలేక పోయిన చేయదగ్గ సాధన గొప్పగా చేయిస్తాను , సంకల్పమ్ మీరు చేసుకోవాలి నేను చేయగలను అని నేను సంకల్పించు కున్నాను నేను చేయిస్తాను అని ఇక మీ ఇష్టం. నాకు ఓపిక ఎక్కువ అతి చేస్తే కోపము ఎక్కువే క్రమశిక్షణ, నిజాయితీ, పట్టుదల, భక్తి ఆసక్తి, దీక్ష ఉన్న వారే నిర్ణయం తీసుకోండి మొదలు పెట్టాక ఏకాగ్రత కుదరలేదు ఏమి చేయాలి అని అడగకండి. ఎందుకంటే ఆకలి రుచిని నిద్ర సుఖాన్ని కోరదు అలాగే ఆశయం మంచిది అయితే ఆచరణ చెడదు.

